క్లుప్తంగా

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



గోపాలపురంలో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగసైదయ్య

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాల పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను సోమవారం సర్పంచ్ శాసనాల నా గసైదయ్య ప్రారంభించారు. ఉపసర్పంచ్ నం దిగామ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ కుటుంబాలకు ఎన్‌ఆర్‌ఐల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బసవయ్య

కోదాడఅర్బన్ : పట్టణానికి చెందిన ఫొటోగ్రా ఫర్స్ కొప్పుల కృష్ణారెడ్డి, వెల్దినేని ప్రకాష్ ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందారు. కోదాడకు చెందిన ఎన్‌ఆర్‌ఐ నారపరాజు లక్ష్మీనారాయణ, పింగళి అమూల్యలు రూ.20,000ల ఆర్థికసా యాన్ని స్థానిక ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నా యకుల ద్వారా సోమవారం బాధిత కుటుంబా లకు అందజేశారు. జూలూరు బసవయ్య, దారాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు శివాలయంలో విశేష పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్ట కామేశ్వరీసమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వ రస్వామి దేవాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహ న్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుం కుమార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, ఆశీర్వచ నాలు, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్ర మాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

అధ్యక్షుడికి సన్మానం



గుర్వయ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

మునగాల : మండలంలోని కలకోవలో మత్స్య సంఘం నూతన పాలకవర్గాన్ని సీపీఎం మం డల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానిం చారు. ఇందులో భాగంగా గ్రామంలో విజయో త్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీ రాములు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతు గుర్వయ్య, మండల నాయకులు షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, ఉపేందర్, మంగయ్య, కృష్ణారెడ్డి, వెంకటాద్రి, వెంకటకోటమ్మ పాల్గొన్నారు.

సీబీసీఐడీకి అప్పగించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

హుజూర్‌నగర్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సీబీసీఐడీకి అప్పగించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఈమేరకు సోమవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయ అధికారి కమలాకర్‌కు విన తిపత్రం అందజేశారు. ఆ పార్టీ నాయకులు నర్సింహారావు, రామస్వామి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



పంపిణీ చేస్తున్న దాతలు

మునగాల : మండల కేంద్రానికి చెందిన నల్ల పాటి పాండురంగారావు వర్ధంతిని పురస్కరిం చుకొని ఆయన కుటుంబసభ్యులు సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎంఈఓ సలీమ్ షరీఫ్ చేతుల మీదుగా పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం కస్తూరిబా గాంధీ, మునగాల, కల కోవ, బరాఖత్‌గూడెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో 180 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, వాసవీక్లబ్ గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవీక్లబ్ అధ్యక్షుడు కాప ర్తి మణికంఠకుమార్, నల్లపాటి శ్రీనివాస్, కం దిబండ సత్యనారాయణ, పీవీడీప్రసాద్, నాగ రాజు, గిరి, రిటైర్డు హెచ్‌ఎం రవి, దాత కుటుం బసభ్యులు శ్వేత, విజయకుమారి పాల్గొన్నారు.

దాతల సహకారం.. భవనాల నిర్మాణం

- గ్రంథాలయ నిర్మాణానికి ఫోరస్ ల్యాబ్ రూ.25 లక్షలు కేటాయింపు
- కమ్యూనిటీ హాల్‌కు ఐఓసీ కంపెనీ దాదాపు రూ.30 లక్షలు వితరణ
- ముమ్మరంగా సాగుతున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



బేస్‌మెంట్ దశలో గ్రంథాలయ భవనం పనులు



కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు

చిలుకూరు : మండల కేంద్రంలో పలు సంస్థల సహ కారంతో భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగు తున్నాయి. సుమారు రూ. 50 లక్షలకు పైగా నిధులతో గత నెల రోజులుగా పనులు నాణ్యవంతంగా జరుగు తున్నాయి. చిలుకూరు మండలానికి మణిహారంగా నిలిచిన చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయానికి స్థానిక జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు నిధు లు జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు మంజూర య్యాయి. ఆ నిధులతో గ్రంథాలయం భవన నిర్మాణ పనులు బేస్‌మెంట్ వరకు పూర్తయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, చిలు కూరు గ్రం థాలయ అభివృద్ధి కమిటీ, గ్రామపెద్దల సహకారంతో గ్రంథాలయ అభివృద్ధి పనులకు కోదాడ మండల పరిధిలోని విజయవాడ- హైదరాబాద్ హైవేపై ఉన్న ఫోరస్ ల్యాబ్ వారు రూ.25 లక్షలతో ఆగిపోయిన భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. అయితే ఇప్ప టివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మం జూరు కాలేదని కమిటీ సభ్యులు తెలిపారు.

రూ. 30 లక్షలతో కమ్యూనిటీ హాల్..

కాగా, రెండేళ్ల క్రితం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) పైపులైన్ చిలుకూరు గ్రామం నుంచి విజయవాడ వైపు వెళ్లింది. దీంతో చిలుకూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దల సహకారం తో ఐఓసీ వారు ఆనాడు కంపెనీ నిధుల నుంచి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఐఓసీ కంపెనీ వారు ప్రస్తుతం పాత పోలీస్‌స్టేషన్ ఉన్న పాత భవనాన్ని కూల్చివేసి ఆ స్థలంలో నూతనంగా రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాల్ కోసం పక్కా భవనాన్ని నాణ్యవంతంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే భవన నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దాతలు సహకరించాలి



చిలుకూరులో నూతన గ్రంథలయ నిర్మాణ పను లు ముమ్మరంగా జరుగు తున్నాయి. స్థానిక జెడ్పీటీ సీ నిధుల నుంచి రూ.10 లక్షలతో బేస్‌మెంట్ లెవల్ వరకు పనులు జరిగాయి. ఫోరస్ ల్యాబ్ వారు ఇచ్చిన రూ. 25 లక్షలతో భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి దాతలు ముం దుకొచ్చి సహకరించాలి.

– అంబాల వెంకటి,
గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్

అనుబంధాన్ని పెంచేందుకు ఆత్మీయ సమ్మేళనాలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



గోండ్రియాలలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

అనంతగిరి : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆద ర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్ అన్నారు. సోమవారం మం డల పరిధిలోని గోండ్రియాలలో నిర్వహిం చిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. నాయకులు, కార్యకర్తల మధ్య అనుబంధాన్ని పెంచేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 27న ప్రతీ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చాలన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్త లు, నాయకులకు, అభిమానులను ఉద్దేశించి పంపిన సందేశాన్ని వినిపించారు. రైతును రాజు చేసేందుకు పంట పెట్టుబడి, రైతుబీమా పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర రావు, సర్పంచ్ నెల్లూరి లీలావతీబాబురావు, ఎంపీ టీసీ కృష్ణవేణి, మురళి, గంగూరి శ్రీను, గంగూరి సం తోష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలను ప్రతిష్ఠించడం మన ఆచారం



చిలుకూరులో ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : గ్రామ దేవతలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం మన ఆచారమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పాత చిలుకూరులో బొడ్రాయి, ముత్యాలమ్మ, మడే లయ్య స్వాముల దేవాలయాలకు భూమి పూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొం డా సైదయ్య, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ జనార్దన్, డీఎల్‌డీఏ డైరెక్టర్ నర్సయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, సైదులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతో పీఏసీఎస్ అభివృద్ధి



కోదాడఅర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఆవుల రామారావు



చిలుకూరు : మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ భాషం సైదులు

కోదాడఅర్బన్ : అందరి భాగస్వామ్యంతో పీఏసీఎస్ అభివృద్ధి సాధ్యమైందని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన జరిగిన పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడారు. తమ పాలక వర్గం ఏర్పడిన మూడు సంవత్సరాల కాలంలో రూ.8 కోట్లతో నడు స్తున్న సొసైటీ నేడు రూ. 25 కోట్ల టర్నోవర్‌కు చేరు కుందని తెలిపారు. కోటి రూపాయలతో సంఘం పరిధిలోని గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం గోదాముల నిర్మించామన్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ బుడిగెం నరేష్, డైరెక్టర్లు వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రావు, బాబు, రమాదేవి, శ్రీనివాసరావు, చంద్రమౌళి, సీతారామయ్య, గోబ్రా, వెంకటేశ్వర్లు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు రాముడు, ప్రసాద్, సీతయ్య, రామ్మోహన్ పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి

చిలుకూరు : రైతుల సహకారంతోనే ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని ఆ సొసైటీ చైర్మన్ భాషం సైదులు అన్నారు. సోమ వారం మండలంలోని బేతవోలు ప్రాథమిక సహ కార సంఘంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావే శంలో ఆయన మాట్లాడారు. రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకీరామాచారి, సంఘం సీఈఓ పాషా, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతి

హుజూర్‌నగర్ : పట్టణంలో సోమవారం గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మ గాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, సూర్యనారాయణ, సత్యనారాయణ, వాసు దేవ రావు, శ్రీను, అంజయ్య, కాశయ్య, వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామపురంలో 'కంటి వెలుగు'

మేళ్లచెరువు : మండలంలోని వెంకట్రామపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్ర మాన్ని సర్పంచ్ కల్పన వీరనాగిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు గ్రామంలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యుడు డాక్టర్ సతీష్, ఉపసర్పంచ్ కరీం, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా



సర్వారంలో పీఏసీఎస్ గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



గరిడేపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అం డగా ఉంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ పార్టీకి అం డదండలని, ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయం గా పని చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాల న్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.3500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు. కార్యకర్తలు సమష్టిగా పార్టీ బలోపే తానికి కృషి చేయాలన్నారు. అభివృద్ధిని చూసి కొం త మంది ఓర్వలేక తప్పుడు ప్రచారాలు, ఆరోప ణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మం డల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, సుధీర్, శ్రీహరి, శంభిరెడ్డి, ఇసాక్, అరవింద్‌రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సొసైటీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

గరిడేపల్లి : తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక సహకార సంఘం గోదాంను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల హయాం లో సహకార సంఘాలు పూర్తిగా నిర్వీర్యం అయ్యా యని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బలోపేతమయ్యాని తెలిపారు. రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వం గోదాములను నిర్మిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెం డెం శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ కృష్ణకుమారి, ఎంపీ టీసీ బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు పెండెం ముత్యా లుగౌడ్, మీసాల యోహాన్, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ గోపయ్య, సుధాకర్‌రెడ్డి, రామయ్య, సాయి వెంకన్న తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రఘునాథపాలెంకు చెం దిన మలికంటి పాపయ్య కుటుంబసభ్యులను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్థానిక ఏరియా హాస్పిటల్లో పరామర్శించారు. ఆయన వెం ట పలువురు నాయకులు ఉన్నారు.

చిరుధాన్యాలతో రక్తహీనత నివారణ



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ విజయలక్ష్మి



నడిగూడెంలో మాట్లాడుతున్న సీడీపీఓ విజయచంద్రిక

హుజూర్‌నగర్ : రక్తహీనత నివారణకు చిరుధాన్యా లు తీసుకోవాలని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. హుజూర్‌నగర్‌లోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం పోషణ్ పక్వాడ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు టీ–3, రక్తహీన తపై అవగాహన కల్పించారు. స్థానిక హెల్త్, ఆర్ బీఎస్‌కే వారి సహకారంతో రక్త పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ రహీమా, సూపర్‌వైజర్లు హేమదేవి, సోమమ్మ, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్య కర్తలుపాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యత తెలుసుకోవాలి

ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ప్రాముఖ్యత తెలుసు కోవాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. పోష ణ్ పక్వాడలో భాగంగా స్థానిక మండల సమాఖ్యలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం చిరుధాన్యాలతో చేసిన ఆహారాలను ప్రద ర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎం పీడీఓ శాంతకుమారి, సీడీపీఓ విజయలక్ష్మి, ఏపీఎం సౌజన్య, సీసీ, వీఓఏలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

నడిగూడెం : పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని సీడీపీఓ విజయ చంద్రిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సం క్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో ఆమె మాట్లాడారు. చిన్న వయస్సు నుంచే చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాల న్నారు. అనంతరం విద్యార్థులకు వకృత్వా, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహు మతులె పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహ సీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.య డ్రయ్య, ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి, సూపర్‌వైజర్ రజిని, అంగన్‌వాడీ కార్యకర్తలు కొండలమ్మ, స్వర్ణ కుమారి, సవిత, కవిత, శకుంతల పాల్గొన్నారు.

కిషోర బాలికలకు రక్తపరీక్షలు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కిషోర బాలిక లకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పఠాన్‌జానిబీ పాల్గొని మాట్లాడారు. పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని కోరారు. కా ర్యక్రమంలో ఏఎన్‌ఎం పద్మ, ఐకేపీ జానిబేగం, జ్యోత్స్న, కాశమ్మ, జ్యోతి, మాధవి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పౌష్టికాహారంతోనే చిన్నారులు, గర్భిణు లు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత అన్నారు. సోమవారం ఆమె మున్సిపాలిటీలోని 8వ వార్డులో గల అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ యడవల్లి పద్మ, ఆయా కరుణాజ్యోతి, మల్లిక, ధనమ్మ, పద్మ, సరిత తదితరులున్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



తాడువాయిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మునగాల : మండలంలోని తాడువాయి శివారులో గల శివాలయం ఆవరణలో మంగళవారం నిర్వ హించబోయే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్య క్షుడు తొగరు రమేష్ కోరారు. సోమవారం తాడు వాయిలో సమ్మేళనం జరిగే సభాస్థలిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయా దవ్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మెట్టు శ్రీనివాస్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లొడంగి సంజీవ, ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సైదులు, ఆం జనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

అంతరించిపోతున్న కళలను కాపాడాలి



మహిళా డప్పు కళాకారులకు చీరలు, గజ్జెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సరోజనమ్మ

గరిడేపల్లి : అంతరించిపోతున్న జానపద కళలను కాపాడడానికి తమవంతు కృషి చేస్తామని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జోగు అరవింద్‌రెడ్డి, సర్పంచ్ జోగు సరోజనమ్మ అన్నారు. సోమవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో డప్పు నేర్చు కుంటున్న మహిళలకు జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువ గల చీరలు, గజ్జె లను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు ముందు కొచ్చి డప్పు నేర్చుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డప్పు మాస్టర్ అమరవరపు సతీష్, చిలక పిచ్చయ్య, ఎల్.రమేష్, నందిపాటి సామ్రాట్, నందిపాటి శ్రీను, అనంతు చంద్రయ్య, మహిళా డప్పు కళాకారులు చంద్రకళ, మణెమ్మ, దుర్గమ్మ, పద్మ, రాణి, నాగమణి, రజిత, కళమ్మ ఉన్నారు.

నేడు హుజూర్‌నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మంగళవారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ శ్రేణు లు, నాయకులు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొ నాలని జెడ్పీటీసీ కె.సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, గోపిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శానంపైడి సైదిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



హుజూర్‌నగర్ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



కోదాడఅర్బన్ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో హెచ్‌ఎం గోపాలస్వామి, తదితరులు

కోదాడఅర్బన్ : ఐఎన్‌టీఎస్‌ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) జాతీయ పరీక్ష ఫలితాలలో పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కె అక్షజ్‌రెడ్డి ల్యాప్ ట్యాప్ గెలుపొందగా ముగ్గురు విద్యార్థులు కే.కే శవ్, షేక్ సైఫా, షేక్ అజ్మీర్‌లు ట్యాబ్‌లు గెలుపొం దినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.గోపా లస్వామి సోమవారం తెలిపారు. మరో ముగ్గురు విద్యార్థులు మూడవ బహుమతి, ఐదుగురు విద్యా ర్థులు నాల్గవ బహుమతి, ఏడుగురు విద్యార్థులు ఐదవ బహుమతి, 81 మంది విద్యార్థులు కన్సోలే షన్ బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యా సంస్థల ఈజీఎం మురళీకృష్ణ అభినందించారు. ఆర్ఐ వెం కటయ్య, ఉపాధ్యాయులు శేషుబాబు, వీరారెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

98 మంది విద్యార్థుల ఉత్తీర్ణత

హుజూర్‌నగర్ : జాతీయ ఒలింపియాడ్ రెండవ దశ పరీక్షలో స్థానిక చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం పీవీ రమణారావు సోమవారం తెలిపారు. ఫిబ్రవరి 12న నిర్వహిం చిన జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షను రాసిన 162 మంది విద్యార్థుల్లో 98 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. పి.హర్షితలక్ష్మి జాతీయస్థాయిలో రెండో బహుమతి, చేతన్ శ్రీవాత్సవ్ నాలుగవ బహుమతిని పొందగా, సహస్ర, ధాత్రి అయిదవ బహుమతి, పలువురు గోల్డ్ మెడల్, మెరిట్ ధ్రువపత్రాలు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారిని అభినందిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



కార్యక్రమంలో పాల్గొన్న రంగస్థల కళాకారులు

హుజూర్‌నగర్ : అర్హులైన రంగస్థల కళాకారులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని కళాకారుల సంఘం నాయకులు కోరారు. సోమవారం ప్రపం చ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లో నిర్వహించిన రంగస్థల కళాకారుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక గాంధీ పార్క్ సెంటర్‌ను రంగస్థల ప్రదర్శ నలకు ఉపయోగపడేలా చేయాలని వారు కో రారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డి.సత్యనారాయణ, బి.కొండన్న, సీహెచ్.భిక్షం, డి. రామకృష్ణ, గోవిందు, మల్ల య్య, రామన్న, బాబు, భద్రాచలం, రమేష్, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

వేలాద్రి మృతి బాధాకరం

కోదాడ రూరల్ : మండలంలోని కాపుగల్లు గ్రామా నికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బాలెబోయిన ఉపేందర్ తండ్రి వేలాద్రి మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.శశిధర్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో సోమవారం మృ తిచెందిన వేలాద్రి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులరి ్పంచిన వారిలో గ్రామసర్పంచ్ కాసాని వెంకటే శ్వర్లు, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాదరెడ్డి, రేవూరి వెం కటాచారి తదితరులు ఉన్నారు.



వేలాద్రి మృతదేహానికి నివాళులర్పిస్తున్న శశిధర్‌రెడ్డి, చందర్‌రావు

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు సత్కారం



సన్మానిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన దొంతగాని లక్ష్మమ్మను సోమవారం కల్లు గీత పారిశ్రామిక సహ కార సంఘం ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఆ సంఘం అధ్యక్షుడు వై.రామస్వామి గౌడ్, గౌడ సంఘం, గౌడ విద్యా ర్థి సంఘం నాయకులు వై.కిరణ్‌గౌడ్, జి.స్వా మిగౌడ్, జి.వెంకట్ గౌడ్, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

నేరేడుచర్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మం జూరు చేస్తున్న నిధులతోనే అన్ని గ్రామాలు అభివృ ద్ధి చెందుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రక టనలో అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కేంద్ర నిధులతో అభివృద్ధి సాధించిన గ్రామ పం చాయతీలకు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పం చాయతీ సతత్ వికాస్ పురస్కారాలు వచ్చాయని తెలిపారు. మండలంలోని దిర్శించర్ల గ్రామ పం చాయతీకి అవార్డు రావడం హర్షనీయమన్నారు.

పాఠశాలలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయొద్దు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయవద్దని ఆ గ్రామ మాజీ సర్పంచ్ సుం కర క్రాంతికుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో క్రీడా ప్రాం గణాలు ఏర్పాటు చేయకుండా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల చదువుకు అం తరాయం కలుగుతుందన్నారు. ఇప్పటికే పాఠశాల ల్లో అంగన్‌వాడీ కేంద్రంతో పాటు గ్రామ పం చాయతీ వాటర్ ట్యాంకు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారన్నారు.